**L. RAMANA**
M.L.C
Local Authorities Constituency,
Karimnagar, Telangana
Deputy Floor Leader, BRSLP

# 502, MLA Quarters, MS3 Block,
Hyderguda, Hyderabad - 500 029.
Ph : 040-23220009
Email : lgandula.ramana@gmail.com

**తేదీ: 17-08-2026.**

**గౌరవనీయులైన శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారు**
**ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్రం,**
**హైదరాబాద్.**

విషయం: తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన చేనేత కార్మికులకు చేయూత పథకం ద్వారా పెన్షన్ అందించేందుకు సరళమైన, పారదర్శకమైన విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి.

< < > >

ఆర్యా,

తెలంగాణ రాష్ట్రంలోని చేనేత రంగం తరతరాలుగా వేలాది కుటుంబాలకు జీవనాధారంగా ఉంది. అయితే వృద్ధాప్యం, ఆదాయలేమి, వృత్తిపరమైన ఇబ్బందుల కారణంగా అనేక మంది పేద చేనేత కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అటువంటి అర్హులైన చేనేత కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు చేయూత పథకం ద్వారా పెన్షన్ అందించే విధానం అమలు చేయడం ఎంతో అవసరం.

అదేవిధంగా, అర్హులైన ఏ ఒక్క చేనేత కార్మికుడు కూడా పథకానికి దూరం కాకుండా, చేయూత పథకాన్ని క్రింది మూడు విధానాల ద్వారా అమలు చేయాలని కోరుతున్నాను.

**1. ఇప్పటికే పొందుతున్న ఆసరా పెన్షన్‌ను కొనసాగించాలి.**

ప్రస్తుతం అర్హత కలిగి ఆసరా పెన్షన్ పొందుతున్న చేనేత కార్మికుల పెన్షన్‌ను యథావిధిగా కొనసాగించాలి.

కొత్తగా చేయూత పథకం అమలు చేస్తున్న కారణంగా ఇప్పటికే ప్రభుత్వ సామాజిక భద్రతా పథకం ద్వారా లబ్ధి పొందుతున్న చేనేత కార్మికులకు ఎటువంటి నష్టం లేదా అన్యాయం జరగకుండా చూడాలి.

**2. చేనేత సహకార సంఘాలలో సభ్యత్వం ఉన్న 50 సంవత్సరాలు నిండిన పేద నేతన్నలకు చేయూత.**

చేనేత సహకార సంఘంలో సభ్యత్వం కలిగి, 50 సంవత్సరాలు నిండిన, అర్హత కలిగిన పేద చేనేత కార్మికులకు కొత్తగా చేయూత పథకం ద్వారా పెన్షన్ అందించాలి.

ఇటీవల జరిగిన చేనేత సహకార సంఘాల ఎన్నికలలో చేనేత జౌళి శాఖ ధ్రువీకరించిన సభ్యుల జాబితాను ఆధారంగా తీసుకుంటే, అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం సులభంగా, పారదర్శకంగా మరియు వేగంగా పూర్తిచేయవచ్చు.

**<u>3. జియో ట్యాగ్ కలిగిన అర్హులైన నేతన్నలకు సంఘ సభ్యత్వంతో సంబంధం లేకుండా చేయూత.</u>**

చేనేత రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు తప్పనిసరిగా సహకార సంఘంలో సభ్యుడై ఉండాల్సిన పరిస్థితి ఉండకపోవచ్చు.

అందువల్ల జియో ట్యాగ్ కలిగి, చేనేత వృత్తిలో కొనసాగుతున్న అర్హులైన నేతన్నలకు, వారు చేనేత సహకార సంఘంలో సభ్యులా కాదా అనే విషయంతో సంబంధం లేకుండా, ప్రభుత్వం నిర్దేశించే అర్హత ప్రమాణాల ఆధారంగా చేయూత పథకాన్ని వర్తింపజేయాలి.

ఈ విధానం ద్వారా సహకార సంఘాలలో సభ్యత్వం లేనప్పటికీ, వాస్తవంగా చేనేత వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న అర్హులైన నేతన్నలకు కూడా సామాజిక భద్రత కల్పించవచ్చు.

ఈ మూడు విధానాలను సమన్వయంతో అమలు చేస్తే ఇప్పటికే పెన్షన్ పొందుతున్న చేనేత కార్మికుల ప్రయోజనాలను కాపాడడంతో పాటు, సహకార సంఘాలలో సభ్యత్వం ఉన్న అర్హులైన వృద్ధ నేతన్నలకు మరియు సంఘ సభ్యత్వం లేనప్పటికీ జియో ట్యాగ్ కలిగిన నిజమైన చేనేత కార్మికులకు కూడా న్యాయం చేయవచ్చు.

చేనేత కార్మికుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపించాల్సిన శ్రద్ధను దృష్టిలో ఉంచుకుని, ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలించి, సంబంధిత శాఖలకు తగిన ఆదేశాలు జారీ చేసి, అర్హులైన ప్రతి పేద చేనేత కార్మికుడికి చేయూత పథకం ప్రయోజనం అందేలా చర్యలు చేపట్టాలని మనవి చేస్తున్నాను.

ధన్యవాదములతో,

L. Ramana

( ఎల్. రమణ )
ఎం.ఎల్.సి,
స్థానిక సంస్థల నియోజకవర్గం, కరీంనగర్.